www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



అంగరంగ వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

7 లో..

యాదాద్రి భువనగిరి | బుధవారం 28, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 243 | పేజీలు: 08 | వెల: 5/-




## రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు

- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు
- రేపు పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

- ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని







హైదరాబాద్,జనవరి27(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పని సరిగా వినియో గించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,

మిగతా 2లో..



## దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

- తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8 కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి

నల్లగొండ,జనవరి27(వార్త వేదిక సూర్య): కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల

మిగతా 2లో..



## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

- నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు
- పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్

న్యూఢిల్లీ,జనవరి27(వార్త వేదిక సూర్య): ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూప కల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మిగతా 2లో..

## మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలి

- రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి27(వార్త వేదిక సూర్య): ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం జాతరను వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

గిరిజన ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు జరిగే ఈ పండుగను వనదేవతల మహోత్సవంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చే జాతరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా మేడారం ఆలయాన్ని ప్రజా ప్రభుత్వం

మిగతా 2లో..







## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

- నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం
- సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,జనవరి27(వార్త వేదిక సూర్య): యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరపున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా

మిగతా 2లో..

# సీఎం అంటే కోల్ మాఫియా

- 'సైట్ విజిట్ సర్టిఫికేషన్' అనే విధానం ఎందుకు పెట్టారు?
- రెండున్నర మూడు కోట్లలో అయ్యే పని దేశం మొత్తంలో.. ఒక్క తెలంగాణలో మాత్రం ఏడు కోట్లు ఎందుకు అవుతుంది?
- విదేశాల్లో తిరుగుతూ ఏదో పాఠాలు నేర్చుకుంటున్నా అంటూ ఫోజులు
- చదువుకోవాల్సిన టైంలో చదువుకోక ఇప్పుడు చదువుకుంటానంటే ఏం వస్తుంది?
- గవర్నర్‌జీ.. బొగ్గు కుంభకోణంపై మీరు జోక్యం చేసుకోండి
- సిబిఐకి ఇస్తారా? సిట్టింగ్ జడ్జికి ఇస్తారా? మీ ఇష్టం ఎవరికి ఇస్తారో ఇవ్వండి.
- రాష్ట్ర గవర్నర్‌ని కలిసిన అనంతరం మీడియా తో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):మా పార్టీ తరఫున శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం, మా సీనియర్ నాయ కుల బృందం అందరం కలిసి గవర్నర్‌కు ఒక వివరమైన విజ్ఞాపన పత్రాన్నిఇచ్చాం.రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, ముఖ్యంగా సింగరే ణిలో జరుగుతున్న దోపిడీ విషయంలో వారికి అందజేయడం జరిగింది. సింగరేణిలో అవినీతి జరుగుతున్నదని ఆధారాలతో సహా మా శాసన సభాపక్ష ఉపనాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు పత్రికా సమావేశంపెట్టి, ఆధారాలతో సహా బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైంది.

మీడియా కూడా మాకు సహకరించి, ఈ కుంభకోణాన్ని పూర్తిస్థాయిలో బట్టబయలు చేసేసరికి పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతా ఉన్నాయి. కేవలం మాట్లాడటమే కాదు, ఆధారాలతో సహా మరి ఈరోజు పూర్తిస్థాయిలో ఈ కుంభకోణాన్ని బట్టబయలు చేసినం. దాన్ని డైవర్ట్ చేయడానికి, ప్రజల అటెన్షన్‌ని,

మిగతా 2లో..



## సిట్ విచారణకు హాజరైన సంతోష్ రావు

హైదరాబాద్,జనవరి27(వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో సిట్ అధికారులు ఆయనను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలంటూ సిట్ సోమవారం ఆయనకు నోటీసులు ఇచ్చింది. దాంతో ఇవాళ సంతోష్‌రావు సిట్ అధికారుల ఎదుట విచారణకు వచ్చారు. సోమవారం సిట్ నోటీసులు అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రేపు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరవుతానని, కేసు సంబంధించి వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతానని అన్నారు.



## వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

- ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం
- భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం
- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి27(వార్త వేదిక సూర్య): భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్-2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా

మిగతా 2లో..

## నేటి నుంచే మేడారం జాతర

- మొదలైన జాతర సందడి
- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం



ములుగు,జనవరి27(వార్త వేదిక సూర్య): రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు.. మళల్‌ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజక వర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్‌గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎంను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బడ్జెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పునర్నిర్మించిందని గుర్తు చేశారు. భారీగా నిధులు కేటాయించి రూ.250 కోట్లతో ఆలయ ప్రాకారం విస్తరణతో పాటు సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్దరాజు గద్దెలను విశాలంగా నిర్మించామన్నారు. గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా గద్దెల ప్రాంగణాన్ని ఆధునీకరించి, నాలుగు దిశలా తోరణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రహ దారులు, శాశ్వత మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణను ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని స్పష్టం చేశారు. మేడారం తల్లుల స్ఫూర్తితో సాగిన ప్రజాస్వామ్య పోరాట ఫలితంగానే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా తల్లుల చెంత మంత్రివర్గ సమావేశం నిర్వహించామన్నారు. సమ్మక్క-సారలమ్మ తల్లుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధికి పునరంకితమవుతామని తెలిపారు.

నాలుగు రోజుల పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. కోటిన్నర మంది భక్తులు తరలివచ్చే అంచనాలతో, అమెరికా నుంచి ఫోన్ ద్వారా ఉన్నతాధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. గిరిజనులు, ఆదివాసీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని, జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా భక్తులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు

**కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**రేపు పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి శంకుస్థాపన**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో తీసుకున్న స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని విమర్శించారు. గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఆ లోపాలను సరిదిద్దుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 39 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి, ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా ప్రైవేట్ నిర్మాణ సంస్థలతో భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంతో పాటు ఐదేళ్ల నిర్వహణ బాధ్యతను కూడా ఆయా సంస్థలే చేపడతాయని చెప్పారు. మూడు నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణంలో కార్యాలయాలు నిర్మిస్తుండగా, వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజ్ హాల్, గర్భిణీలు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు, విశాలమైన వెయిటింగ్ హాల్స్, మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మిగిలిన కార్యాలయాల శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండో దశలో జిల్లా కేంద్రాల్లోనూ ఇలాంటి ఇంటిగ్రేటెడ్ భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. తాలిమ్‌లో ఇప్పటికే నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, జూన్ 2 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో శంకుస్థాపన పూర్తయిందని, పఠాన్‌చెరువు-శంకర్‌పల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కన్‌స్ట్రక్షన్ సంస్థ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం**

రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవాన్ని కాపాడే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాత్రికేయుల అక్రిడిటేషన్ అంశంపై అన్ని జర్నలిస్టు సంఘాల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని గతంలో జారీ చేసిన జీవోలో మార్పులు చేర్పులు చేసి కొత్త జీవోను విడుదల చేసినట్లు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు.

# సీఎం అంటే కోల్ మాఫియా

మొదటి పేజీ తరువాయి..

దృష్టి మళ్లించడానికి, విచారణ పేరిట ఇవాళ ఒకరి తర్వాత ఒకరిని పిలుస్తున్న విషయం కూడా మీకు తెలుసు.

ఇవాళ సిఎం అంటే తెలంగాణలో చీఫ్ మినిస్టర్ కాదు, సీఎం అంటే కోల్ మాఫియా కి నాయకుడిగా ఇవాళ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చింది. ఈ కుంభకోణాన్ని, రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో ఉండే మా కార్మిక సోదరులు



కూడా అర్థం చేసుకుంటే... చాలా స్పష్టంగా ఆధారాలతో సహా మేము బయటపెట్టిన తర్వాత, ముఖ్యంగా మేము లేవనెత్తిన కొన్ని ప్రశ్నల విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఒక్క సమాధానం కూడా రావడం లేదు.

ఈ విషయంలో స్పందించాల్సిన ముఖ్యమంత్రి గారేమో అప్పుడప్పుడు ఫుట్ బాల్ ఆడుతున్నాడు సింగరేణితో. లేదా ఇవాళ విదేశాల్లో తిరుగుతూ ఏదో పాఠాలు నేర్చుకుంటున్నా అంటూ ఫోజులు కొడతా ఉన్నాడు. కానీ నేను వారికి గుర్తు చేస్తున్నా... ఏ వయసులో ముచ్చట ఆ వయసులో జరగాలి. చదువుకోవాల్సిన టైంలో చదువుకోక ఇప్పుడు చదువుకుంటానంటే ఏం వస్తదో ఒకసారి వారు కూడా ఆలోచించుకోవాలి.

పది కోట్ల రూపాయలు సింగరేణి నిధులు, సింగరేణి సంస్థకు సంబంధించిన నిధులు దుర్వినియోగం చేసి, మీరు ఫుట్ బాల్ ఆటకి వినియోగించడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రజలతో మీరు ఎలాగూ ఫుట్ బాల్ ఆడుతున్నారు, కానీ సింగరేణి సంస్థతో కూడా ఫుట్ బాల్ ఆడుతూ పది కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి ఈరోజు ఆ సంస్థకి తీరని అన్యాయం చేసింది రేవంత్ రెడ్డి

ఒక్క స్కామ్ కి సంబంధించి ఇన్ని ఆధారాలు బయటపెడితే కూడా, ఒక్క స్కామ్ సంబంధించి కూడా ఇప్పటివరకు పాలకుల వైపు నుంచి సమాధానం లేదు. టెండర్ల విషయంలో గతంలో ఎన్నడూ లేని 'సైట్ విజిట్ సర్టిఫికేషన్' అంటే మీరు సైట్ మీదకి రావాలి, అక్కడికి వచ్చినట్టు సర్టిఫికెట్ తీసుకోవాలి అన్న నిబంధన పారదర్శకతకు పాతరవేసి ఎందుకు పెట్టారు? గతంలో ఎన్నడూ లేని విధంగా ఇది ఎందుకు పెట్టారంటే ఇంతవరకు సమాధానం లేదు.

భారతదేశంలో ఎక్కడ ఏ కోల్ గనిలో లేని, ఏ బొగ్గు గనిలో లేని నిబంధన ఇక్కడనే ఎందుకు పెట్టారు అంటే ఇంతవరకు సమాధానం రాదు. నిజంగానే 2018 నుంచి 2024 వరకు ఈ నిబంధన గనుక కేంద్ర ప్రభుత్వం ఒకవేళ సిఫారసు చేసి ఉంటే, ఆ రోజున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. అన్ని టెండర్లను కూడా ట్రాన్స్పరెంట్ గా ఆనాడు మేము పిలిచినాం.

అందుకే ఆరోజు అన్ని మైనస్ టెండర్లు వచ్చినాయి. ఎస్టిమేటెడ్ కాస్టుంటే తక్కువ ఖర్చుకే సింగరేణికి డబ్బు ఆదా చేస్తూ ఆరోజు జరిగిన మాట వాస్తవమా కాదా? టెండర్లలో లేని షరతు మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేషన్' అనే విధానం ఎందుకు పెట్టారు? ఎవరికి లాభం చేయడానికి? నిబంధన అప్పటినుంచి తొమ్మిది నెలల్లో ఎన్ని సంస్థలు ఇప్పటివరకు ఎంతమంది కాంట్రాక్టర్లు సైట్ సందర్శించారు? మీకు ఎన్ని ఈమెయిల్స్ వచ్చాయి? ఎన్ని లేఖలు వచ్చాయి? ఎన్ని సర్టిఫికేట్లు సింగరేణి సంస్థ జారీ చేసింది? ఒక వైట్ పేపర్ (శ్వేత పత్రం) ప్రచురించండి అని మేము డిమాండ్ చేస్తే ఇంతవరకు సమాధానం లేదు.

కొంతమందికే సెలెక్టివ్‌గా ఎందుకు ఇచ్చారు మీరు? కొంతమందికే సెలెక్టివ్‌గా మీరు ఎందుకు మరి కొంతమంది కాంట్రాక్ట్ సంస్థలనే ఎందుకు మీరు ఎన్నుకుంటున్నారు? మిగతా వాళ్ళని ఎందుకు పక్కన పెడుతున్నారు? ఇందులో రింగ్ మాస్టర్, సృజన్ రెడ్డి అనే వ్యక్తి ముఖ్యమంత్రి బావమరిది అవునా కాదా అని మేము అడిగితే, ఇంతవరకు సమాధానం రాదు, ఇంతవరకు ఆయన విషయంలో స్పష్టత రాదు.

ఒక నైనీ టెండర్లే కాదు, నైనీ బొగ్గు గని టెండర్లే కాదు. అన్ని టెండర్లను పారదర్శకత ఉండాలి. నైనీలో కూడా గతంలో 2021లో, 2022లో రెండు సార్లు మా ప్రభుత్వం ఉన్నప్పుడు టెండర్లు పిలిచాం. కానీ ఆ రోజు ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేట్' అనే నిబంధన లేదు. మరి ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవసరం లేనిది, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నిబంధన ఎందుకు అవసరమైంది?

సోలార్ పవర్ స్కామ్ గురించి కూడా మేము బయట పెట్టాం. భారతదేశంలో ఎక్కడైనా మెగావాట్‌కు రెండున్నర నుంచి మూడు కోట్లలో ఇవాళ సోలార్ నిర్మాణం జరుగుతా ఉంది.

కానీ తెలంగాణలో మాత్రం సింగరేణి పిలిచిన సోలార్ టెండర్లలో మాత్రం ఏడు కోట్లు. రెండున్నర మూడు కోట్లలో అయ్యే పని దేశం మొత్తంలో, ఒక్క తెలంగాణలో మాత్రం ఏడు కోట్లు ఎందుకు అవుతున్నది? ఇది స్కామ్ కాదా సోలార్ పవర్‌లో అని మేము నిలదీస్తే ఇంతవరకు సమాధానం లేదు.

ఎక్స్‌ప్లోజివ్స్ , జిలెటిన్ స్టిక్స్, 30 శాతం అదనంగా రేటు పెంచారు. డైరెక్టర్లు నిలదీస్తే బోర్డులో, వాళ్ళ మీద యాక్షన్ తీసుకున్నారు తప్ప, కాంట్రాక్టర్లకు లాభం చేసే పనిలో మాత్రం కాంగ్రెస్ పార్టీ వెనకకు తగ్గలేదు. ఈ అన్ని విషయాలు ఇవాళ గవర్నర్ దృష్టికి తీసుకువచ్చం. కాంట్రాక్టర్లను బెదిరించి, కాంట్రాక్టర్లను ఒక రింగు చేసి ఇవాళ ప్రజా ధనాన్ని దోచుకుంటున్న తీరును వివరించడం జరిగింది

ఇవాళ గౌరవ గవర్నర్ గారిని అడిగాము. సార్ మీరైనా ఇన్వాల్వ్ కాండి లేదా కిషన్ రెడ్డి కి ఆదేశం ఇవ్వండి.. సిబిఐ కి ఇస్తారా? సిట్టింగ్ జడ్జికి ఇస్తారా? మీ ఇష్టం ఎవరికి ఇస్తారో ఇవ్వండి.

కానీ ప్రజా ధనాన్ని కొల్లగొట్టే ఈ దుర్మార్గపు వ్యవస్థను, అటు సోలార్ పవర్‌లో కుంభకోణం, ఇటు సింగరేణి ఓబి గనుల్లో కుంభకోణం.. దీన్ని అడ్డుకోండి అని విన్నపం చేశాం.

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్




మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు



- మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు
- అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

సంగారెడ్డి,(వార్త వేదిక సూర్య): సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్దనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్దనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి చేశారు.

# నేటి నుంచే మేడారం జాతర

(మొదటి పేజీ తరువాయి)



ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గద్దెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గద్దెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి. యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷-జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు. ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.






## సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ సన్మానం

**మహేశ్వరం, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ 2019 నుంచి 2024 వరకు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామానికి మండల, జిల్లా, జాతీయ, అవార్డులు పొందిన సందర్భంగా నన్ను గుర్తించి భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్,

### తెలంగాణ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో
## సాముహిక జన్మదినోత్సవం...

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు మోత్కూరు పెన్షనర్స్ భవనంలో 70 ఏళ్ల పై బడిన ప్రభుత్వ ఉద్యోగులు సామూహిక జన్మదినం కేక్ కట్ చేసి ఘనంగా. జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం యూనిట్ అధ్యక్షులు బి.



యాదిరెడ్డి, కార్యదర్శి ఏ. వల్లభాయి, కోశాధికారి వి. యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. అవిలిమల్లు, జిల్లా కార్యదర్శి ఎం. అంజయ్య, ఉపాధ్యక్షులు టి. మనోరాచారి, యాదగిరి లక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రామ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధులు ఎస్. భాస్కరాచారి, ఏ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో పద్మశాలీలు ప్రాతినిధ్యం వహించాలి

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
రానున్న మున్సిపల్, జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలల్లో పద్మశాలీలు ప్రాతినిధ్యం వహించేందుకు ఆసక్తి చూపాలని పద్మశాలి, చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య, లు కోరారు. మంగళవారం నాడు స్థానిక నియో స్పోర్ట్స్ క్లబ్ లో కోచ్కు కన్నయ్య అధ్యక్షతన పద్మశాలి, చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా పద్మశాలీలు పూర్తిగా వెనుకబడిపోయారని, ఈ



ఎన్నికల ద్వారా రానున్న రోజుల్లో చట్టసభలలో అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్నాథం, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు ప్రసాద్ నేత, మండల పట్టణ అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం బిక్షపతి కార్యనిర్వకాధ్యక్షుడు నల్ల యాదగిరి ,మున్సిపల్ అధ్యక్షుడు కూరపాటు రాములు మండల చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరి రాములు, ప్రధాన కార్యదర్శి పసునూరి యాదయ్య, చేనేత సంఘం మేనేజర్ వేముల నర్సయ్య లక్ష్మణ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలి

**యుటిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న**

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
పి ఆర్ సి. కమిటీ వేసి నివేదిక తెప్పించుకొని రెండున్నరేళ్ళు పూర్తి కావొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధకు నిదర్శనమని యుటిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న అన్నారు. మంగళవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పి.ఆర్..సి సకాలంలో రాకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ, నిరాస్పతలో ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు సబంధించిన 25ను సవరించిన తర్వాతనే రేషన లైజేషన్ అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 40% ఫిట్మెంట్‌తో కూడిన పి.ఆర్.సి ని అమలు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.



# ఐలు అభ్యర్థి మందరపు శ్రీనివాసరావుని గెలిపించాలి

**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**

**రామన్నపేట, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
జనవరి 30న జరిగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అభ్యర్థి మందడపు శ్రీని వాసరావు సీరియల్ నెంబర్ 160 కి ఓటు వేసి గెలిపించాలని, ముద్రించిన కరపత్రాన్ని సీనియర్ న్యాయవాది ఉయ్యాల హను మంతు గౌడ్ రామన్నపేటలో ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదుల సమస్యలు, రక్షణ చట్టం, మరియు జూనియర్ న్యాయవాదులకు హెల్త్ కార్డుల సమస్యలపై, చిన్ననాటి నుండి పనిచేసినటువంటి అనుభవం కలిగిన వ్యక్తిని బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవాలని ఆయన కోరారు.న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం ద్వారా దేశవ్యాప్తంగా, తెలంగాణ రాష్ట్రంలో దాడులు పెరిగిపోతున్నాయని ఈ దాడులను అరికట్టాలంటే రక్షణ చట్ట మే మార్గమని ఆయన అన్నారు.రక్షణ చట్టం కోసం జూనియర్ న్యాయవాదులకు నేల కు 10 ఉపకార వేతనం ఇవ్వాలని,2019 తర్వాత బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్న యువ న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉన్నదని,ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి శ్రీనివాసరావును గెలిపించాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదసు యాదయ్య, పాల పరమేష్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలను సమర్థవంతంగా శాంతియుతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని**


**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
మున్సిపాలిటీ ఎన్నికలను సమర్థవంతంగా, శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణరావు, రాష్ట్ర డి.జి.పి. శ్రీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలలు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపాలటి ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో 116 మున్సిపాలటీలు, 7 కార్పొ రేషన్లకు ఎన్నికల నిర్వహణలకు సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమల్లోకి వస్తుందని తెలిపారు, అలాగే ఎన్నికల నియమ నిబంధలకు అనుగుణంగా వ్యవహరించి, ప్రశాంత వాతావరణంలో సమర్థ వంతంగా నిర్వహించాలని, పోలింగ్ బూతులలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీలలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అన్నారు, అలాగే ఎన్నికల ప్రక్రియలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాటుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలను సిద్దంగా చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా రావు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల విజయవంతంగా నిర్వహించారని, అలాగే మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయ లన్నారు. విధుల్లో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు చెప్పారు, ఎన్నికల విధుల్లో తగినంత సిబ్బందిని నియమిస్తామని అన్నారు.



వీసి లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంశు యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మున్సిపల్ కమిషనర్ల తో మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కి అనుగుణంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు

ఈ సమావేశంలో ఆర్టీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మోగిన మున్సిపల్ నగారా..

**...ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని..**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్




రాని కుమిదిని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. 116 మున్సిపాలిటీలకు 7 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొ నున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎన్నికల కమిషనర్ కుమిదిని కోరారు. షెడ్యూల్ ప్రకారం 28వ తేదీ ( బుధవారం ) నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అభ్యర్థులు తమ నామినేషన్లను 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి మూడో తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఇచ్చారు. అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. పోలింగ్ ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కోన సాగుతుంది. ఓట్ల లెక్కింపు 13వ తేదీన ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుంది ఓట్ల లెక్కింపు కాగానే ఫలితాలు వెల్లడిస్తారు. జిహెచ్ఎంసి ఒకే సంస్థగా ఉంటుందా లేక మూడు సంస్థలుగా సంస్థలుగా విడిపోనున్నదా అనేది ఫిబ్రవరి 10 తర్వాత తేలనున్నదని అధికారులు వెల్లడించారు.

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే వారికి అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఆస్తిపన్ను బకాయిలు చెల్లిస్తేనే నామినేషన్లు వేయడానికి అర్హులని ప్రకటించారు

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 12 వార్డులగాను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ స్థానాలకు బుధవారం ఉదయం 10;30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ పోటీ చేయనున్న అభ్యర్థులను నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో 2 మున్సిపల్




కార్యాలయంలో 2 కౌంటర్ల చొప్పున మొత్తం నాలుగు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క కౌంటర్లో మూడు వార్డులో చొప్పున నాలుగు కేంద్రాలను 12 వార్డులకు నామినేషన్లను స్వీకరించినట్లు తెలిపారు. ఈ 30 న సాయంత్రం 5 గంటల వరకు మూడు రోజులపాటు నామినేషన్లను తీసుకుంటామన్నారు. 31 నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1న అభ్యంతరాలు స్వీకరణ, 2 అభ్యంతరాలు పరిష్కారం 3 మధ్యాహ్నం మూడు గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని , అనంతరం పోటీలో ఉండే అభ్యర్థులను తుది జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.. ఫిబ్రవరి 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 12 వార్డుల సంబంధించిన 26 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ

**- ఎండీ జాహంగీర్**

**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి**

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీలో సిపిఎం పార్టీ పోటీచేస్తుందని, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సీఐటీయూ జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జాహంగీర్ హాజరై ఆయన మాట్లాడుతూ. నేటి రాజకీయాలు అభివృద్ధి కాకుండా వ్యాపా రంగా మారిందని అలాంటి డబ్బు రాజకీయాలను ప్రజలు తిరస్క రించాలని కోరారు. ప్రజా సమ స్యలు పట్టని నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలనే వారి ఎత్తులను ప్రజలు తిప్పికొట్టాలన్నారు.పదవులు ఆభరణం కాదని అది పోరాటానికి ఆయుధంగా ఉంటుందని, అలాంటి పోరాట పటిమ కలిగిన కమ్యూనిస్టులనే ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. మోత్కూరు మున్సిపాలిటిలో నెలకొన్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ఘనత సిపిఎం పార్టీకి ఉంధన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సురేందర్ పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.




## మోత్కూరులో మొదలైన మున్సిపల్ ఎన్నికల సందడి

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మోత్కూరులో ఎన్నికల సందడి మొదలైంది. మున్సిపాలిటీలోని ఉన్నా 12 వార్డులలో 14,383 మంది ఓటర్లు ఉండగా పురుషులు 7106 మహిళలు 72 77 మంది ఉన్నారు. చైర్ పర్సన్ పీఠం ఎసి మహిళా రిజర్వు అయ్యింది. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్. భాజపా, సిపిఐ, సిపిఎం పార్టీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.

**జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం**

## జిల్లా అధ్యక్షులుగా గోపీనాథ్

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ జిల్లా అధ్యక్షునిగా మోత్కూరు క్లస్టర్ వ్యవసాయ అధికారి తుంగ గోపినాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను జిల్లా అధ్యక్షులు నియమించినట్లు గోపీనాథ్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.





## మొక్కలు నాటిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**ఆత్మకూరు (ఎం), జనవరి 27 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్,మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు,వైఎస్సార్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎర్ర సోమిరెడ్డి సీసీ రోడ్డు ఇరుపక్కల మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు. గ్రామ పంచాయతీ తర పున ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పంచాయతీ కార్యదర్శి,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి కొండముచ్చు వేషధారణతో తాత్కాలిక పరిష్కారం

**-లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి**

**ఆత్మకూరు (ఎం), జనవరి 27 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి చొరవతో కోతుల బెడద నుండి తాత్కాలిక ఉపశమనం కోసం కొండముచ్చు వేషధారణలో ఒక వ్యక్తిని నియమించారు. ఈ






సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండముచ్చు వేషధారణతో కూడిన వ్యక్తులు కనిపిస్తే, కోతులు ఇళ్లలోకి, పొలాల్లోకి రాకుండా భయపడి పారి పోతాయని, తద్వారా పంటలకు, ప్రజలకు కొంత ఉపశమనం కలుగు తోందని, కొండముచ్చుల వేషధారణే కాకుండా, ముందు ముందు గ్రామ స్తుల సహకారంతో కోతులను బంధించి అటవీ ప్రాంతాలకు తరలించడం, పెద్ద శబ్దాలు చేయడం, టపాసులు కాల్చడం వంటి చర్యలను కూడా చేపడుతమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రం విడుదల

**ఆత్మకూరు (ఎం), జనవరి 27 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని దేవాలయ



ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బీసు చందర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు గట్టు విశాల్ ,బండారు సత్యనారాయణ ,లోడి వెంకటయ్య, గందే సత్యనారాయణ,శివ స్వాములు, మాద నర్సయ్య, సుడి నర్సిరెడ్డి, బత్తిని శ్రీశైలం, నరసింహ, విజయ్, ఉపేందర్, సాయి, రవి చింటూ, వెంకటేష్ యాదగిరి,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల జామ మసీద్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా ఎస్కె రహీమ్**

**ఆత్మకూరు(ఎం),జనవరి 27 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ ముస్లింలు జామ మసీద్




నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్కె రహీమ్ ఉపాధ్యక్షులుగా ఎస్కె హమీద్ ఎన్నికైనారు. అనంతరం ఎస్కె రహీమ్ ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారు మసీద్ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తా మన ముస్లింల సమస్యలపై నిరంతరం కొట్లాడతా అని తెలిపారు నా ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో కార్యదర్శి ఎస్కె జాఫర్ కోశాధికారి ఎస్కె ముస్తఫా మెంబర్లు ఎస్కె జమాల్ కశిం మహబూబ్ అంజాద్ మదర్ యాకుబ్ జానీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ ప్రజా ప్రతినిధులకు సన్మానం

**వలిగొండ,జనవరి 27(వార్తా వేదిక సూర్య):** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలిచిన గౌడ ప్రజాప్రతినిధులకు వలిగొండ మండల కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. బీర్ల జాలుకాలువ సర్పంచ్ మద్దెల మంజుల సందీప్ గౌడ్, లింగరాజుపల్లి సర్పంచ్ బోడిగే లింగస్వామి గౌడ్ మాందాపురం సర్పంచ్ దంతూరి యాదమ్మ ఆంజనేయులు గౌడ్ , ఎదుల్లగూడెం సర్పంచ్ కొంతం శ్రీనివాస్ గౌడ్,మరియు ఉపసర్పంచ్ నారగోనీ అశోక్ గౌడ్ లను సన్మానించి మెమొంట్‌లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి పలుసం స్వామి, మాట్లాడుతూ గౌడ ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధికి గౌడ సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు రేఖల లక్ష్మీనారాయణ మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశం మండల కమిటీ సభ్యులు శంకరయ్య, మారయ్య, గంధమల్ల గోపాల్,కొమ్ము గాని అంజయ్య, పలు గ్రామాల సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.







## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు : సిఐ సీతారాం


**మహేశ్వరం, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్ కే. సీతారాం, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , గుడూర్ గేట్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డయల్ 112 వినియోగం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలకు సంబంధించిన నేరాలు వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆపత్కాల పరిస్థితుల్లో డయల్ 112కి ఎలా సమాచారం ఇవ్వాలి, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు కలిగే రక్షణ, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. అలాగే, మహిళల భద్రతకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడ కుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థినులు సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంలోని చెరువుల సుందరీకరణ పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హెచ్ఎండిఏ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో చెరువుల్లోకి విలీనం అవుతున్న మురుగు నీటిని ముందుగా నాళాలు నిర్మించి డైవర్ట్ చేసి, ఆ తర్వాత సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చందనం చెరువు, పెద్ద చెరువు, జల్పల్లి చెరువు, రావిర్యాల చెరువుల సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండిఏ నిధుల నుండి ఒక్కో చెరువుకు రూ.3 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు.



పనులు చేపట్టే ప్రాంతాల్లో నాణ్యతకు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



## భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- **శ్రీ శివగంగా రాజరాజేశ్వరి జాతర ఏర్పాట్లను పరిశీలించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**
- **అభివృద్ధి పనులకు నిధులకు కొరత లేకుండా చూస్తాం కె ఎల్ ఆర్**
- **శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తాం ఆలయ ఛైర్మన్ అల్లే కుమార్**

**మహేశ్వరం, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం పట్టణంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సందర్శించారు. త్వరలో జరగనున్న, మహాశివ రాత్రి బ్రహ్మో త్సవాల, ఏర్పాట్లను ప్రభుత్వం తరపున పరిశీలిం చారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలె కుమార్, ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం సహ ఇతర నిర్మాణాలు చకచకా జరుగుతున్నాయని కేఎల్ఆర్, కొనియాడారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్డిఎఫ్,దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి నిధులను కిచ్చెన్నగారి సహకరంతో వచ్చాయని ఆలయ ఛైర్మన్ ఆలె కుమార్ తెలిపారు. మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉండే అయ్యప్ప భక్తులకు కొత్త సన్నదానం కట్టుకునేందుకు సహకరిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. శ్రీ శివగంగా



రాజరాజేశ్వరి దేవి ఆలయంతో పాటు అక్కన్న- మాదన్న ప్రాంగణాలను తిర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## బోట్ల సుశీల ఎల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణి

**మోటకొండూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** మోటకొండూర్ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బోగారం లక్ష్మి కుటుంబానికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోట్ల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు మిత్రులు బియ్యం అందజేశారు..ఈ కార్యక్రమంలో బోట్ల నర్సయ్య, లక్ష్మి నరసమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ అనసూయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొలగాని నరేష్, బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి నర్సింహులు,వంగపల్లి నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు నాగులు, నల్ల అశోక్, సామాజిక నాయకులు బందేల నరేష్,బోట్ల నరేష్,వంగపల్లి ఉదయ్,బోగారం పాండు, విజయ్ తదితరులు పాల్గొన్నారు .

## గీత కార్మికుడు మృతి

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10 లక్షలు ఎక్సిగ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి**

**గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ ) జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్**

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో విషాదం నెలకొంది .గీత వృత్తితో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు యమగానీ బక్కయ్య గౌడ్ (48) మోకుజారి క్రింద పడ్డాడు , చికిత్స నిమిత్తం



తరలిస్తుండగా మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారి మృతితో గ్రామంలో విషాదాయలు నెలకొన్నాయి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10 లక్షలు ఎక్సిగ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ ) జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సేఫ్టీ మూకులను తక్షణమే లైసెన్స్ ఉన్న ప్రతి ఒక్క గౌడు కు అందించి ఈ యొక్క మరణాలను అరికట్టాలని కోరారు .


## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణం లోని స్థానిక హోసింగ్ బోర్డు కలని లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి బిక్షపతి నరేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శిబిరాన్ని వినియోగించు కొని ఆరోగ్యవంతులై ఉండాలని కోరారు. ఈ శిభిరం లో కంటి, దంత తదితర సమస్య ల తో బాధ పడుతున్న వారికి ఉచిత వైద్యం అందించి మందులు, కండ్ల అద్దాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయం సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, పోత్నాక్ ప్రమోద్ కుమార్, తాంగేళ్లపల్లి రవి కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, ఆమనాథ్, ఈరాపాక నర్సింహా, కౌసర్ తదితరులు పాల్గున్నారు.





## దామోదర రాజనర్సింహ ఓ.ఎస్.డి.ని మర్యాదపూర్వకంగా కలిసిన జిపిఓ నాయకులు

**మోత్కూరు, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఓ ఎస్ డి పాక రమేష్ ను సచివాలయంలో మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసినట్లు జిపిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిపిఓ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్, వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి భైరబోయిన భాస్కర్, జిపిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు బాలరాజు తదితరులు ఉన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

**భువనగిరి, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** గత సంవత్సరం జులై నెలలో రిటైర్మెంటైన అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటివరకు అందలేదని, వెంటనే ఇప్పించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలివేరు రమాకుమారిల ఆధ్వర్యంలో జిల్లా



కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో అనేకమార్లు పోరాటం చేసిన ఫలితంగా రిటైర్మెంట్ అయిన టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయకపోవడం విచారకరమని వారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ తోపాటు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ సౌకర్యం కూడా ఇవ్వాలని వారు కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టరేట్ లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు దాసరి పాండు, రిటైర్మెంటైన అంగన్వాడీ కార్యకర్తలు అంజమ్మ , తులసమ్మ, లక్ష్మమ్మ , వరలక్ష్మి, వెంకమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం...

**యాదగిరిగుట్ట, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముక్కెర్ల మల్లేష్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి న్యాయం చేస్తామని తెలిపారు, అందులో భాగంగా మార్కెట్ యార్డ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.




ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, డాక్టర్ గిరిధర్, సుడుగు జీవన్ రెడ్డి, బెజగం శివకుమార్, సుదగాని గోపాల్ గౌడ్, సలాం, కైరంకొండ సంతోష్, ఎర్రగుంట్ల శేఖర్,పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లోఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్‌పల్లి పరిధిలోని జనచైతన్య కాలనీ ఫేజ్1, మహాలక్ష్మి రెసిడెన్స్ సమీపంలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ





సందర్భంగా దేవాలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు జరిపారు. మంగళవారం తెల్లవారుజామున పెద్దమ్మ తల్లికి పంచామృత అభిషేకం, అలంకరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దమ్మ తల్లి భక్తుల కోరికలను నెరవేర్చే దైవంగా ప్రసిద్ధి చెందిందని భక్తులు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ప్రతి శనివారం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు..ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ ధర్మకర్తల సభ్యులు తుంగ రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుమన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, సికిందర్ రెడ్డి లతో పాటు మహాలక్ష్మి రెసిడెన్స్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# విద్యుదాఘాతంతో ఇల్లు కాలిపోయిన బాధితులకు 1,50,000 ఆర్థిక సాయం

### - మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**నాంపల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం నేరెళ్లపల్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన కుటుంబానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అండగా నిలిచారు. నాంపల్లి మండలం నేరళ్ల పల్లి గ్రామానికి చెందిన పొగాకు నగేష్ ఇల్లు ఈనెల 21న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఆ కుటుంబం సర్వం కోల్పోయి రోడ్డున పడటంతో, విషయం తెలుసుకున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడు నగేష్ కుటుంబానికి రూ. 1,50,000 (అక్షరాలా లక్షా యాభై వేల రూపాయల) నగదును ఆయన స్వయంగా అందజేశారు. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం తన బాధ్యతని, బాధిత కుటుంబం ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, గ్రామ సర్పంచ్ సాగర్ల యాదయ్య, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, నాయకులు వీరమళ్ళ



బిక్షం, కర్నాటి లింగస్వామి పాల్గొన్నారు. అలాగే వార్డు మెంబర్లు ఎరుకలి సత్యనారాయణ, కమళ్ళ మహేష్‌తో పాటు ఉడత శంకరయ్య, మురళి, వంగూరి నగేష్, బచ్చనబోయిన వెంకన్న, పొగాకు సైదయ్య, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత పోలీస్ చరిత్రలో ధృవతార కె.ఎస్.వ్యాస్

### పోలీస్ అకాడమీలో ఘనంగా కె.ఎస్. వ్యాస్ వర్ధంతి వేడుకలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
ఆర్.బి.వి.ఆర్.ఆర్. తెలంగాణ పోలీస్ అకాడమీలో, అకాడమి డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దివంగత కె.ఎస్. వ్యాస్ ఐపీఎస్ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఘన నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. అకాడమి ప్రాంగణంలోని కె.ఎస్. వ్యాస్ బ్లాక్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి ఔట్‌డోర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి, అడ్మిన్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్‌లు పూలదండలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి మాట్లాడుతూ, భారతదేశ పోలీస్ చరిత్రలో ధృవతారలా నిలిచిన మహానుభావుడు కె.ఎస్. వ్యాస్ అని కొనియాడారు.

అడ్మిన్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, గ్రేహౌండ్స్ వంటి విశిష్ట వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో నక్సలిజాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేసిన నిజమైన పోలీస్ అధికారి కె.ఎస్. వ్యాస్ అని తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, తాను డైరెక్ట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా గ్రేహౌండ్స్‌లో తొలి




శిక్షణ పొందిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, ఫీల్డ్‌లో నక్సలిజాన్ని ఎదుర్కొనే సమయంలో వ్యాస్ మార్గదర్శకాలు భగవద్గీతలా మారాయని అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్లు నరహరి, శ్రీనివాసరెడ్డి లు కూడా వ్యాస్ సేవలను స్మరించుకున్నారు. డి.ఎస్.పీ ఆదూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ అకాడమీలో మొదటి డైరెక్ట్ రిక్రూట్ సబ్ ఇన్‌స్పెక్టర్ బ్యాచ్‌గా కె.ఎస్. వ్యాస్ బ్లాక్‌లోనే నివసిస్తూ శిక్షణ పొందామని గుర్తుచేసుకుంటూ, పోలీస్ వ్యవస్థకు ఆయన అందించిన అమూల్యమైన సేవలను కొనియాడారు. ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు శ్రీరామమూర్తి, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, వి.సి. రమణ, వి.వి. శ్రీనివాసరావు, నరహరి, డి.ఎస్.పీలు ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, భాస్కర్, రామారావు, కృష్ణ, తోట శ్రీనివాసులు, తిరుపతి, ఏ.ఓ. యాదమ్మ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మహేష్, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, శంకర్, చైతన్య, కృష్ణ, ఫణి, రమేష్, నాహెర్, రామకృష్ణ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# కృషి యువజన సంఘం ఆధ్వర్యంలో భరతమాత పూజ మహోత్సవం

### కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలో కృషి యువజన సంఘం ఆధ్వర్యంలో భరతమాత పూజ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై, విజేతలకు బహుమతులు



అందజేసి కృషి యువజన సంఘం సభ్యులను అభినందించారు.

ఆయన మాట్లాడుతూ యువత క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.కృషి యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచంలోనే ఒక ఉన్నత శిఖరం అని, భారతమాత ముద్దుబిడ్డలమైన మనమందరం ఆమెను ప్రతిరోజూ స్మరించుకుంటూ జీవించాలని తెలిపారు. అలా చేయడం ద్వారా మనం పుట్టిన గడ్డకు గౌరవం ఇచ్చినట్లవుతుందని పేర్కొన్నారు.

అలాగే క్రీడలు శరీరానికి ఉల్లాసాన్ని కలిగించి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతోనే కబడ్డీ పోటీలను నిర్వహించామని కృషి యువజన సంఘం సభ్యులు తెలిపారు.

## ఎస్‌పిడీసీఎల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**దేవరకొండ, జనవరి 27 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం నాడు ఎస్ పిడీసీల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడంలో కాంట్రాక్టర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిం చేందుకు ఎస్పి డీసీల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు అంకితభావంతో పని చేయాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కాంట్రాక్టర్ల సహకారం మరింత అవసరమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆలంపల్లి నర్సింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ మల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, అనంతగిరి, ఎస్ పి డీసీల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు గాజుల శ్రీనివాస్, సంతోష్, జువ్వ శ్రీనివాస్, బి. సైదులు, సైదులు, యాదయ్య, హనుమ, మున్న, యాదయ్య, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిబావిలో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జనవరి 27(వార్త వేదిక సూర్య):**
మేడిబావి, బీదల బస్తీ,వీరయ్య గల్లి ప్రాంతాల్లో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల వివిధ అధికారులతో కలిసి పర్యటించారు. గురువారం రోజున మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ చేతుల మీదుగా సీసీ రోడ్ పనుల శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులు కోటి రూపాయల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.నాణ్యమైన రోడ్ల నిర్మాణంతో ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని, వర్షాకాలంలో వచ్చే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడమే తమ లక్ష్యమని, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి సహకారంతో డివిజన్ సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ తెలిపారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఈ వేణు, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## ఆరంఘర్ వంతెన కింద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

### రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య):**
20వ తేది రాత్రి 9 గంటలకు ఎస్‌హెచ్‌ఓ రాజేంద్రనగర్ ఆదేశాల మేరకు రోల్‌కాల్‌కు హాజరైన అనంతరం, ఫిర్యాదుదారు రమేశ్ (హెచ్ జి –1536)తో కలిసి బి సి –ఎ ప్యాట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో 21వ తేది ఉదయం 7:45 గంటల సమయంలో



ఆరంఘర్ వంతెన కింద గుర్తు తెలియని పురుషుడు పడిఉన్నాడని డయల్–100కు సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడ సుమారు 30–35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉండగా, శరీరంపై చొక్కా లేకుండా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతడు భిక్షాటన జీవిగా ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారణ చేపట్టినప్పటికీ, మృతుడి గుర్తింపు సంబంధించి ఎలాంటి సమాచారం లభించలేదని పోలీసులు వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించి, తదుపరి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.






# అత్తాపూర్ సర్కిల్‌లో కార్మికులకు అవగాహన కార్యక్రమం

**పరిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమైనవి : డీసీ సమ్మయ్య**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య): అత్తాపూర్ సర్కిల్ పరిధిలో మంగళవారం డీసీ సమ్మయ్య ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు వారి హక్కులు, భద్రతా చర్యలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం పరిశుద్ధ కార్మికులను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినం



దించారు. ఈ సందర్భంగా డీసీ సమ్మయ్య మాట్లాడుతూ,"నగర పరిశుభ్రతకు పరిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు అమూల్యమైనవి. వారు మన ఆరోగ్య రక్షకులు. వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీపీవో స్వాతి పాల్గొని పరిశుద్ధ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి స్థానిక అధికారులు, సిబ్బంది మరియు పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ కరణ్‌తో కార్పొరేటర్ కొంతం దీపిక భేటీ

సికింద్రాబాద్, జనవరి 27(వార్త వేదిక సూర్య): జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ ను మంగళవారం మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం



డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనుల పై చర్చించారు. దీనికి కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు

# మణికొండలో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

**వాలీబాల్ టోర్నమెంట్‌లో సాయి టీంకి బంగారు పతకం**

మైలర్ దేవ్ పల్లి జనవరి 27 ( వార్త వేదిక సూర్య): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఠాకూర్ దీపక్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం మణికొండ బతుకమ్మ గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పోటీ పడగా,



ఉదయం ప్రారంభమైన మ్యాచ్‌లు రాత్రి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. చివరకు సాయి టీం మొదటి బహుమతిగా బంగారు పతకం సాధించగా, శ్రీకాంత్ టీం రెండో బహుమతిగా వెండి పతకం గెలుచుకుంది.ఈ సందర్భంగా ఠాకూర్ దీపక్ సింగ్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావన పెరుగుతుందని తెలిపారు.

# జాతీయ అండర్-17 హాకీ జట్టుకు ఖమ్మం చరణ్ ఎంపిక

గట్టుప్పల, జనవరి 27 (వార్త వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన ఖమ్మం చరణ్ ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈ నెల 29న జరగనున్న జాతీయ అండర్?17 హాకీ పోటీలకు ఎంపికయ్యాడు.కరీంనగర్ జిల్లా రుక్మపూర్‌లోని సోషల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న చరణ్ తన ప్రతిభతో జాతీయస్థాయిలో చోటు దక్కించుకోవడం విశేషం. జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబర్చి గ్రామానికి, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.









# దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి

**- జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

దేవరకొండ, జనవరి 27(వార్తా వేదిక సూర్య): దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నేడు జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు

ఈ సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజల మద్దతు సంపాదించాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువుగట్టు గుట్ట మెట్లు రిపేర్ చేయలేదు... పైకి వెళ్ళి దర్శనం ఎలా చేసుకోవాలి..?

- చెరువుగట్టులో వసతులు కరువు...
- తమ గోడు వినే వారే లేరని భక్తుల ఆవేదన
- మల, మూత్రల వాసన భరించలేక భక్తుల ఇబ్బందులు

నల్లగొండ,జనవరి 27(వార్తా వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువు గట్టు లోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో వసతులు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుట్ట పైకి వెళ్ళే మెట్లు రాళ్ళు తేలి ఉన్నాయని వాటిని బాగు చేయలేదని భక్తులు అంటున్నారు. ఆ మెట్ల మీద కాలు పెట్టి ఎక్కే క్రమంలో జారీ పడి పోతున్నామని, ఎక్కే దారిలో మెట్లకు ఇరువైపులు పట్టుకొని ఎక్కడానికి కట్టెలను కూడా కట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్లు ఇరుకుగా ఉన్నాయని విశాలంగా చేయాలని కోరుతున్నారు.

పైకి ఎక్కె దారి మధ్యలో త్రాగు నీరు అందుబాటులో లేదని ఒక భక్తురాలు సృహ తప్పి క్రింద పడి పోయిందని వెంటనే తోటి భక్తులు స్పందించి తమ దగ్గర ఉన్న వాటర్ బాటిల్ తో నీళ్ళు తాగించి లేపడం జరిగిందని భక్తులు వాపోయారు.

**చెరువు గట్టు గుట్ట క్రింది నుంచిపై వరకు ఉన్న అన్ని మెట్లను సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి వెంటనే రిపేరు చేసి, విశాలంగా చేయాలి. భక్తులకు త్రాగు నీరు అందుబాటులో ఉంచాలి. దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి.**

**- వడ్లగోని గంగాధర్ గౌడ్**
**నడికుడ గ్రామం,గుర్రం పోడ్ మండలం.**







గుట్ట పైన దేవాలయం దగ్గరకి వెళితే మల, మూత్రాల వాసన భరించలేక పోతున్నామని భక్తులు వాపోతున్నారు.

కోట్ల రూపాయల ఆదాయం ఎక్కడికి వెళుతుందని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

కనీస వసతులు కల్పించడంలో దేవాలయ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యా రని అంటున్నారు.

# ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకుని ఎన్నుకోవాలి...

**- యువ నాయకుడు పులిపాటి వంశీ**

చౌటుప్పల్, జనవరి 27(వార్తా వేదిక సూర్య):
రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటరు డబ్బులకు ఎటువంటి ప్రలోభాలకు లోకాకుండా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని చౌటుప్పల్ పదో వార్డు కు చెందిన పులిపాటి వంశీ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన భాగం. ఇవి నేరుగా ప్రజల రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. పట్టణాలు, నగరాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ, పారిశుధ్యం, వీధి దీపాలు, పార్కులు, మార్కెట్లు వంటి అంశాలన్నీ మున్సిపాలిటీ పరిధిలోకి వస్తాయి. ఈ సేవల నాణ్యత మున్సిపల్ పాలనపై ఆధారపడి ఉంటుంది. కావున మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయడం ప్రతి పౌరుడికి అత్యంత కీలకమైన బాధ్యతగా భావించాలన్నారు.

మున్సిపల్ ఎన్నికల ద్వారా ప్రజలు తమ ప్రాంతానికి నాయకత్వం వహించే వారిని ఎన్నుకుంటారు. కౌన్సిలర్లు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత వహిస్తారు. వారు సమర్థంగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలు ఓటు వేయడం ద్వారా నిజాయితీగా పనిచేసే, సేవాభావం కలిగిన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను అధికారంలోకి తీసుకురాగలరు. ఓటు వేయకపోతే లేదా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, అర్హత లేని వారు అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.



ఓటు అనేది మనకు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. అదే సమయంలో అది ఒక బాధ్యత కూడా. డబ్బు, లంచం, బెదిరింపులు లేదా పార్టీ భావోద్వేగాలకు లోనుకాకుండా, అభ్యర్థుల పనితీరు, నిజాయితీ, అభివృద్ధి దృష్టిని పరిశీలించి ఓటు వేయాలని కోరారు.. అవగాహనతో ఓటు వేయడం వల్ల అవినీతికి చెక్ పడుతుంది మరియు ప్రజా పరిపాలన మెరుగుపడుతుంది. ప్రజలు చైతన్యంగా ఓటు వేస్తే నాయకులు కూడా బాధ్యతగా పనిచేయాల్సి వస్తుంది.“అని యువనాయకుడు పులిపాటి వంశీ తెలిపారు.

# మహారుద్ర యాగానికి మాజీ మంత్రి హరీష్‌రావుకి ఆహ్వానం

**- శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం తరుపున ఆహ్వానించిన ఏడుదొడ్ల రవన్న**

నాంపల్లి, జనవరి 27 (వార్త వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు మహా చండీ యాగ ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి హరీష్ రావుకి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు.

హైదరాబాద్ లోని రాగన్నగూడాలో శ్రీ శ్రీ రేణుక రాజ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మెల్లూరు నవీన్ శర్మ గారి సమక్షంలో జనవరి 28 తారీకు నుండి ఫిబ్రవరి 1 వ తారీకు వరకు జరుగు మహారుద్ర సహిత సహస్ర చండీ మహాయాగానికి నాంపల్లి మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు ,మాజీ మంత్రి హరీష్ రావు గారిని. హైదరాబాద్ లోనీ.తన నివాసంలో కలిసి మహా చండీ యాగానికి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు గారు మాట్లాడుతూ గతంలో ఇలాంటి యాగం కె సి ఆర్ చేశారు


అని గుర్తు చేస్తూ లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ మహా యాగానికి అందరూ హాజరై అమ్మ వారి కృపకి పాత్రులు కావాలి



అన్నారు అలాగే ఇంత మంచి సంకల్పంతో ,ఎంతో వ్యయ ప్రయాసలతో కోరి, ఇంత పెద్ద యాగాన్ని నిర్వహిస్తున్న మోల్లూరి నవీన్ శర్మ గారికి ,యాగ సభ్యులకి, యాగానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను . అన్నారు. వీరితో పాటు దేశ్ముఖ్, స్వామి రావు, బండి వెంకన్న, యన్నం మధుసూదన్ రెడ్డి, కోన్ రెడ్డి ఏడుకొండలు తదింతరులు ఉన్నారు.

# దేవరకొండ పట్టణం 11వ వార్డులో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, జనవరి 27 (వార్త వేదిక సూర్య):
దేవరకొండ పట్టణం 11వ వార్డులో నివసిస్తున్న హసీనాబేగం, ఫరూక్ మహమ్మద్ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల




గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ

పేదలకు సొంత ఇల్లు నిర్మించిలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక నిరుపేద కుటుంబాల కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హుడైన పేదవారికి ఇల్లు అందే వరకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు

ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయనే దానికి ఇందిరమ్మ ఇళ్లే



ప్రత్యక్ష ఉదాహరణ అని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో కూడా దేవరకొండ నియోజకవర్గంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నా.. లేకున్నా..
# నిబద్ధతలో పనిచేశా...

- 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి అవకాశం ఇవ్వండి
- చెరుకు లింగస్వామి గౌడ్

**చౌటుప్పల్, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. అధికారం కోల్పోయినా.. పార్టీ కోసం అహర్నిశలు నిబద్ధతతో పనిచేశానని కాంగ్రెస్ పార్టీ మాజీ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ అంటే అమితమైన అభిమానం ఉందన్నారు. తన తండ్రి చెరుకు యాదయ్య కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతూ, తనను చిన్నప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీకి అభిమానిగా పెంచాడని గుర్తు చేశారు. 2007నుంచి 2009వరకు యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ పట్టణ ఉపాధ్యక్షునిగా, 2009నుంచి 2014వరకు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా, 2014నుంచి నేటి వరకు రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా పదవులు నిర్వహించానన్నారు. అప్పటి నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అభిమానిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేశానన్నారు. ప్రస్తుత మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2009లో భువనగిరి ఎంపీగా బరిలోకి దిగిన నాటి నుంచి మొదలుకొని నేటి వరకు ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్నానన్నారు.



తన వార్డు నుంచి గతంలో రిజర్వేషన్ పరంగా అవకాశాలు రాలేదని, ప్రస్తుతం బీసీ జనరల్ రావడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో బరిలోకి దిగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా రెండు దశాబ్దాలకు పైగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తకు అవకాశం ఇచ్చి, తనను నాయకునిగా తీర్చిదిద్దాలని కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

**తుర్కపల్లి, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళలో స్పెషల్ క్లాస్ లను నిర్వహిస్తున్న సందర్భంగా తుర్కపల్లి గ్రామానికి చెందిన మూడవ వార్డ్ సభ్యులు సోమల్ల కరుణాకర్ విద్యార్థులకు స్నాక్స్ (అల్పాహారం) ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు నడుస్తున్న సందర్భంగా సాయంకాలం ఆకలి ఉండకూడదు అనే ఉద్దేశంతో ఆలోచించి ప్రతిరోజు స్నాక్స్ పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు . అలాగే విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా చదువు పైనే దృష్టి సాదించాలని అన్నారు. మంచిగా చదివి పాఠశాల నుండి మండల్ లో మొదటి స్థాయి




రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం శ్రీనివాస్ చారి , ఉపాధ్యాయులు అయిదవ వార్డ్ సభ్యులు కోట భాగ్యలక్ష్మి విజయ్ , మండల యువకులు గుండబోయిన రాజు,ాఐ షాదుల్లా, సాయికృష్ణ, కోట పవన్, పాల్గొనడం జరిగింది.

# చిట్టెంపహాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ క్రికెట్ వేడుకలు విజేతగా బుషపాక రాజు టీమ్

**నాంపల్లి, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం చిట్టెంపహాడు గ్రామంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ పోటీలలో బుషపాక రాజు నేతృత్వంలోని జట్టు విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది గ్రామ యువతను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో పలు జట్లు పోటీపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన బుషపాక రాజు టీమ్ విజేతగా నిలవగా, వైస్ కెప్టెన్ కోండ్రపల్లి సురేష్ జట్టును సమర్థవంతంగా నడిపించారు. విజేతలకు సర్పంచ్ కోర సైదులు దేవేంద్ర చేతుల మీదుగా రూ. 10,000/- నగదు బహుమతిని అందజేశారు.

దాతల ఆర్థిక సహకారం:

ఈ టోర్నమెంట్ విజయవంతం కావడంలో పలువురు దాతలు తమ వంతు సహకారాన్ని అందించారు విజేత జట్టుకు కాకులవరం శేఖర్ రెడ్డి టీ-షర్టును స్పాన్సర్ చేయగా.. లెజెండ్ టీంకు బచ్చనబోయిన వెంకన్న, విక్టరీ టీంకు కాకులవరం శ్రీనివాస్ రెడ్డి జెర్సీలను అందజేశారు.

ఉప సర్పంచ్ అమరవాది యాదయ్య క్రీడాకారులకు కావాల్సిన బ్యాట్లు, మెమొంటోలను అందించడమే కాకుండా, గ్రౌండ్ క్లీనింగ్ మరియు సీటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

క్రీడాకారులకు మరియు అతిథులకు గడ్డం వెంకటేశ్వర్లు భోజన



సౌకర్యాన్ని కల్పించారు

ఈ సందర్భంగా సర్పంచ్ కోర సైదులు దేవేంద్ర మాట్లాడుతూ గ్రామంలో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం సంతోషకరమని, గెలుపోటముల కంటే స్నేహపూర్వక సంబంధాలే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# దేవరకొండ కిల్లపై బిఎస్పి జెండా ఎగడం కాయం

**దేవరకొండ, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలకు బి ఎస్ పి పోటీ 20 వార్డులు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ గారి ఆదేశం మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ సూచన మేరకు దేవరకొండ 20 వార్డుల నుండి పోటీ ( బిఎస్పీ)బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని మంగళవారం రోజు నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో నల్లగొండ జిల్లా ఈసీ మెంబర్ జుట్టు సతీష్ బహుజన ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండలో విద్యా ఉద్యోగ ఉపాధి పేదలకు సక్రమంగా అందడం లేదని అందుకనే మా పార్టీ అభ్యర్థులను పోటీలో నిలబెడుతున్నాం మా ఏనుగు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీ తోటి గెలిపించాలని మనవి చేశారు రాజ్యాంగబద్ధంగా పౌరులందరికీ సమానత్వంగా



సంక్షేమ ఫలాలు అందే విధంగా చూస్తామని అన్నారు బీఎస్పీ పార్టీలో అవినీతికి తావు లేదని తెలియపరిచారు పట్టణ ప్రజలు మీయొక్క అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై వేసికోరుచున్నాను ఆశీర్వదించగలరని కోరుచున్నాను.





# బీఎస్పీ మండల అధ్యక్షునిగా పల్లేటి వినోద్ కుమార్

**నాంపల్లి, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం బహుజన్ సమాజ్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షునిగా మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన పల్లేటి వినోద్ కుమార్ ను నియమిస్తూ ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఉత్తర్వులు జారీ చేశారు. నాంపల్లి మండల కేంద్రంలో పల్లేటి వినోద్ కుమార్‌కు నియామకపు ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పల్లేటి వినోద్ కుమార్ మాట్లాడుతూ బహుజన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. బీఎస్పీ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# అంగరంగ వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

**చౌటుప్పల్, జనవరి 27(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల మున్సిపాలిటీలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో 40 వ వార్షిక శ్రీ మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సోమవారం రోజున రాత్రి పద్మ బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణతో అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల విగ్రహ సమర్పకులు స్వర్గీయ సూరేపల్లి శంకరయ్య లకు స్వామివారి రథోత్సవం కార్యక్రమం మరియు శ్రీ భావనాఋషి భద్రావతి దేవి మరియు శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను భక్తజన సందర్శనార్థం శ్రీ భావన ఋషి కళానికేతన్ భజన మండలి ఆధ్వర్యంలో చౌటుప్పల పట్టణ పురవీధులలో గుండా ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు , చిక్క నరసింహ, గోశిక అంజయ్య, శ్రీ బడుగు శ్రీరాములు, శ్రీ గోశిక విఠలేశ్వర్ గారు, శ్రీ గుర్రం వెంక టేశం, గోశిక స్వామి, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, శ్రీ గోశిక నరసింహ, శ్రీ భావన ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గౌరవ అధ్య క్షులు గోశిక బిక్షపతి, అధ్యక్షులు శ్రీ బడుగు బాలరాజు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి బడుగు సావిత్రి, ఉపాధ్యక్షులు శ్రీ గంజి మార్కండేయ, ప్రధాన





శ్రీమతి లలిత దంపతుల కుమారులు శ్రీమతి మరియు శ్రీ సూరేపల్లి వేణు శైలశ్రీ మరియు సూరేపల్లి శివ పావని దంపతుల సౌజన్యంతో మరియు శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్ పావని దంపతులు మరియు ప్రధాన కార్య దర్శి గోశిక బాలనరసింహ సరిత దంపతులచే కల్యాణోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు మంగళవారం సాయంత్రం గం. 06.30 ని. జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీ గోశిక బాల నరసింహ, ఉపాధ్యక్షులు నోముల రఘు నాథ్, గోశిక బాలాజీ , సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్, శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ, కోశాధికారి శ్రీమతి బడుగు సుజాత నర్సింహ, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్ధన్, సమన్వయ కార్యదర్శులు గుర్రం సంతోష్ కుమార్, శ్రీ బాల్యం అనిల్ కుమార్ గారు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి, బడుగు లక్ష్మయ్య కార్యదర్శి పోలోజు రాజు, సహాయ కార్యదర్శి శ్రీ సీత తిరుమలేష్, ఆర్థిక కార్య దర్శి పోలోజు వెంకటాచారి, ప్రచార కార్యదర్శి శ్రీ దోర్నాల శంకరయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ బొబ్బలి సింహాచలం, శ్రీమతి కోణం వినోద, ధార హరికుమార్ , మార సంగమేశ్వర్, బడుగు చరణ్ తేజ గారు, శ్రీ రుద్ర యాదగిరి, శ్రీమతి ముషం ప్రమీల గారితో పాటుగా దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ గంజి నరసింహులు బృహ శర్మ, గంజి అనంత రామకిరిటీ మరియు భరత్ పాల్గొన్నారు.



# మేడారంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

## పలు రూట్లలో రహదారుల విస్తరణ - ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీరణకు పెద్దపీట

**మేడారం:** జాతరకు లక్షలాది వాహనాల్లో తరలివస్తుండటంతో ట్రాఫిక్ నియంత్రణ సవాల్‌గానే ఉంటుంది. ఈ సమస్యను తగ్గించేందుకు ఈసారి మేడారానికి సమీపంలోని రోడ్లు.. వంతెనల విస్తరణకు ప్రాధాన్యమిచ్చారు. రూ.100 కోట్లు వెచ్చించి జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో 39 ప్రధాన రహదారులను అభివృద్ధి చేశారు. 10 రోడ్లు, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. వాహనదారులకు ప్రయాణ సౌలభ్యం ఏర్పడనుంది. క్యూలైన్లలో తోపులాటకు ఆస్కారం లేకుండా వెడల్పుగా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం, గద్దెల దర్శనం సందర్భంలో తోపులాట నివారణ, రద్దీ సందర్భాల్లో చోరీల కట్టడి అంశాలపై పోలీసుశాఖ భారీ కసరత్తు చేసింది. ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసింది. 33 చోట్ల దాదాపు 1500 ఎకరాల్లో మూడు లక్షల వాహనాలు నిలిపేలా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగిస్తూ యాప్ ద్వారా ట్రాఫిక్ చిక్కులు, దర్శన సమయాల్లో రద్దీని నియంత్రించే చర్యలు చేపట్టనున్నారు. తప్పిపోయే అవకాశం ఉన్న పిల్లలు, వృద్ధులకు క్యూఆర్ కోడ్ ద్వారా జీపీఆర్ఎస్‌ను అనుసంధానం చేసి ఇట్టే గుర్తించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. సీసీ కెమెరాలు..ఫేస్ రికగ్నేషన్ సాఫ్ట్‌వేర్‌తో దొంగలను పట్టుకొనేందుకు సీసీఎస్, షీటీమ్‌లు సన్నద్ధమయ్యాయి. జాతరకు ఆర్టీసీ విశాలమైన ప్రాంగ ణాలు ఏర్పాటు చేసింది. 4 వేల బస్సులను ప్రయాణికులను తరలించేం దుకు సిద్ధంగా ఉంచింది. ఈ నెల 31 వరకు మొత్తంగా 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం వర్తింపజేశారు. జాతర భక్తులకు జంపన్నవాగు వద్ద సౌకర్యాలు ఆధునీకీకరించారు. ఘాట్లు మరమ్మతులు చేశారు. బావుల్లో పూడిక తీసి.. మోటార్లతో వాగులోకి నీరు ఎత్తుపోసే ఏర్పాట్లు చేశారు. స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవటానికి మహిళలకు షెడ్లు సిద్ధంగా ఉంచారు. ప్రమాదాల నివారణకు 350 మంది ఈతగాళ్లను సిద్ధంగా ఉంచనున్నారు. జాతరలో వంటల సందర్భంలో ప్రమాదాల నివారణకు 268 మంది అగ్నిమాపక సిబ్బంది శకటాలతో సిద్ధంగా ఉన్నారు.



## ఎన్టీఆర్ అభిమానులకు పండగవార్త

### మేలో దేవర-2 షూటింగ్ మొదలు

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది.




## ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి

# క్రేజీ అప్‌డేట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం.

శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్



బద్దలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.



## పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్

# ముమ్మాటికీ నిజం

### మెగాస్టార్ వ్యాఖ్యలతో విభేదించిన గాయని చన్మయి శ్రీపాద

చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవని చిరంజీవి చేసిన కామెంట్స్‌తో గాయని చన్మయి శ్రీపాద విభేదించారు. ఇవి లేకుండా సినీ పరిశ్రమ లేదని ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాటంలే..లొంగిపోవాలన్నది నిజమని చెప్పారు. పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇండస్ట్రీలో నిబద్ధత అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ సమస్య ఎక్కువగా ఉంది. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్త వారికి అవకాశాలు రావు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే వృత్తిపరమైన నిబద్ధత అనే అర్థం. కానీ, ఇండస్ట్రీలో మాత్రం దాని అర్థం వేరు. కొందరు పురుషులు ఈ పదాన్ని ఉపయోగించి మహిళల నుంచి ఏవేవో ఆశిస్తారు. గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇండస్ట్రీలో ఎదురైన చేదు అనుభవాలకు భయపడి ఈ రంగాన్నే వదిలివెళ్లిపోయింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంతోమంది ఇక్కడ వేదికలపై స్పీచ్‌లు ఇస్తూనే ఉన్నారని చిన్మయి తెలిపారు. తాను కూడా గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దాయన తనతో తప్పుగా ప్రవర్తించాడని అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి ఓ లెజెండ్ అని ఆమె అన్నారు. ఆయన తరంలో నటీనటులంతా ఒకరితో ఒకరు స్నేహభావంతో ఉండేవారని.. పరస్పరం గౌరవించుకునే వారని చెప్పారు. లెజెండ్‌లతో కలిసి వర్క్ చేసిన వారు కూడా తన దృష్టిలో గొప్పవారేనని చిన్మయి తెలిపారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్ మీట్‌లో చిరంజీవి ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 'సినీ ఇండస్ట్రీ అద్దం లాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితమే వస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలి. ఇది గొప్ప ఇండస్ట్రీ. 'ఇక్కడ నెగెటివ్ పీపుల్ ఉంటారు. చేదు అనుభవాలు ఎదురవుతాయి' అనుకుంటే అది నీ తప్పిదం. నువ్వు నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరు. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు . నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు. అయితే చిరంజీవి వ్యాఖ్యలతో చిన్మయి విభేదించారు.



## అనసూయ అంటే అంత అభిమానమా?


# నిజంగా గుడి కడతాడా?

టాలీవుడ్ నటి, ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్ పేరు కొంతకాలంగా తరచూ వార్తల్లో వినిపిస్తోంది. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదం.. అనసూయ ఇచ్చిన స్ట్రాంగ్ కౌంటర్.. ఆ తర్వాత సోషల్ మీడియాలో ట్రోలింగ్.. ఇవన్నీ కలిసి ఆ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా మరో సంచలన ప్రకటన వెలుగులోకి వచ్చింది. అనసూయ కోసం గుడి కడతామంటూ ఆమె అభిమాని మురళీ శర్మ ప్రకటించడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. అనసూయ అభిమాన సంఘం అధ్యక్షుడినని చెప్పుకుంటూ మురళీ శర్మ రీసెంట్ గా మీడియాలో హైలెట్ అయ్యారు. అనసూయకు మద్దతుగా ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వైరల్? గా మారాయి. ఇప్పుడు వరుస ఇంటర్వ్యూలతో ట్రెండింగ్ లో ఉంటున్నారు. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్? కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మురళీ శర్మ.. తమిళనాడులో నటి ఖుష్బూకు గుడి ఉన్నట్టు, సమంతకు గుడి ఉన్నట్టు, యాంకర్ అనసూయకు గుడి కడతామని వెల్లడించారు. అభిమానులందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత ఎక్కడ ఆలయం నిర్మించాలనే విషయంపై తేలుస్తామని చెప్పారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు. అనసూయ గారి అనుమతి తీసుకుని, ఆమె అంగీకరిస్తేనే ఆలయ నిర్మాణం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అనసూయ అంటే తనకు అపారమైన గౌరవమని, ఆమె చేసిన కౌంటర్? కు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని చెప్పా రు. అబిమానులందరూ కలిసి అనసూయకు గుడి కడతామని.. అక్కడ పూజారులు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రేమతో ఒక గులాబీ పెట్టినా చాలు అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. దీంతో మురళీ శర్మ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. కొంతమంది అభిమానులు మద్దతు తెలుపుతుంటే.. మరి కొందరు నెటిజన్లు మాత్రం గుడి నిర్మాణ ప్రకటనపై సెటైర్లు వేస్తున్నారు. నిజంగా గుడి కడతారా? ఎక్కడ కడతారు? ఎప్పుడు కడతారు? అనే ప్రశ్నలతో నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ విషయం మరిన్ని మలుపులు తిరిగేలా కనిపిస్తోంది. ఇక అనసూయ విషయా నికొస్తే.. జబర్దస్త్ ద్వారా యాంకర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఒకవైపు యాంకర్ గా వ్యవహరిస్తూనే.. మరొకవైపు సినిమాల్లో కూడా నటించిన ఆమె.. ఆ పాత్రలతో ఊహించని క్రేజ్ సొంతం చేసుకున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఎప్పటికప్పుడు పలు విషయాలపై స్పందిస్తుంటారు. ఇప్పుడు తన గుడి కొడతామన్న ప్రకటనపై రెస్పాండ్ అవుతారో లేదో వేచి చూడాలి.



## ఫిబ్రవరి 6న జననాయగన్

ఇళయ దళపతి విజరు జోసెఫ్ నటించిన సినిమా 'జన నాయగన్‌పై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. హెచ్‌వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా, బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి'కి కొంచెం అడ్వాన్స్ వెన్షన్‌గా ఉండబోతుందనే టాక్ ఇప్పటికే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యు/ఎ సర్టిఫికెట్ ఇవ్వాలన్న సింగిల్ బెంచ్ తీర్పును మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ రద్దు చేసింది. ఈ విషయాన్ని మళ్లీ అక్కడే తేల్చుకోవాలని మేకర్స్‌ను ఆదేశించింది. జన నాయకుడుకు యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చి వెనక్కి తీసుకోవడంపై మేకర్స్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో సర్టిఫికెట్ జారీ చేయాలని సింగిల్ బెంచ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్‌ఫిల్మ్‌సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) స్పష్టం చేసింది. దీనిపై బోర్డు అప్పీల్ చేసింది. ఇప్పటికే చిత్ర యూనిట్ ఈ సినిమా విడుదలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఫిబ్రవరి 6న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లుగా ఇండస్ట్రీలో చర్చ జరుగు తోంది. ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు విజరు కుమార్తె పాత్రలో కీలకంగా కనిపించనున్నారు. విలన్ పాత్రలో బాబీ డియోల్ నటించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని ఇచ్చారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కింది. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల చేయ నున్నట్లుగా నిర్మాతలు ప్రకటించారు.



## ఈ ఏడాది మిల్కీ బ్యూటీకి

# కలిసొచ్చేలా ఉందే!

మిల్కీ బ్యూటీ తమన్నా గత కొంతకాలంగా సరైన అవకాశం లభించక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా స్పెషల్ సాంగ్ లు చేస్తూ వాటికే పరిమితం అయిపోతుందేమో అనే అనుమానాలు కూడా వ్యక్తం అయ్యేలా చేసింది .ఇక ఇప్పుడు తాజాగా తన రూట్ మార్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఒక్కో అడుగు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ మళ్లీ తిరిగి తన పూర్వ వైభవాన్ని దక్కించుకునే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా కోలీవుడ్ లో సుందర్ సి దర్శకత్వంలో విశాల్ హీరోగా వస్తున్న 'పురుషన్' అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగులో 'మొగుడు' అంటూ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా నుండి విడుదల చేసిన టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే ఇప్పుడు సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా ఏకంగా ఇద్దరు స్టార్ హీరోల చిత్రంలో అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. తాజాగా బాలీవుడ్ మీడియా కథనాల నుండి వెలువడుతున్న సమాచారం ప్రకారం.. ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోలైన సంజయ్ దత్, అజయ్ దేవగన్ కాంబినేషన్లో వస్తున్న 'రేంజర్' అనే సినిమాలో తమన్నా అవకాశం దక్కించుకుంది. ఈ సినిమా పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్టైనర్ గా హై వోల్టేజ్ సన్నివేశాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని దర్శకుడు లవ్ రంజన్ నిర్మిస్తున్నారు. తమన్న పాత్ర శక్తివంతంగా అటు నటనకు ప్రాధాన్యత ఉండే పాత్ర కావడంతో ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. యాక్షన్ ఓరియంటెడ్ మూవీ గా వస్తున్న ఈ చిత్రంలో స్టార్ తారాగణం భాగమవుతుండడంతో రేంజర్ ఇప్పటికే అందరి దృష్టిని ఆకట్టుకుంది. మరి ఇలాంటిలో సినిమాలో అవకాశం దక్కించుకోవడంతో తమన్నా తిరిగి పూర్వ వైభవాన్ని అందుకుంటుందా అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్గా ఇండస్ట్రీని ఒక ఊపు ఊపిన ఈమె.. ఇప్పుడు మళ్లీ ఆ స్టార్ స్టేటస్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తోంది. మరి ఈ సినిమాతో తమన్నా తన పూర్వ వైభవాన్ని తిరిగి దక్కించుకుంటుందో లేదో చూడాలి. తమన్నా విషయానికి వస్తే.. 2005లో చాంద్ షా రోషన్ చెహ్రా సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. అయితే ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత కొన్ని ఆల్బమ్ సాంగ్స్ లో కనిపించిన ఈమె.. 2006లో శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. అదే ఏడాది కేడీ సినిమాతో తమిళ సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది. 2007లో వచ్చిన హ్యాపీడేస్ చిత్రంతో తన కెరీర్ లో మళ్లీ వెనుతిరిగి చూసుకోలేదు.. అలా వరుసగా రామ్ చరణ్, అల్లు అర్జున్ , ప్రభాస్ , ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో జతకట్టి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. అంతేకాదు ఒకానొక సమయంలో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోయిన్గా కూడా గుర్తింపు దక్కించుకుంది. అయితే ఈ మధ్యకాలంలో స్పెషల్ సాంగ్ లలో అలరిస్తున్న తమన్న మళ్లీ హీరోయిన్గా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యింది.

## నీలి రంగు గౌనులో ఈషా గ్లామర్ హీట్.. స్టన్నింగ్!

బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ ఈషా గుప్తా మరోసారి ఇంటర్నెట్ ను షేక్ చేస్తోంది. పారిస్ వేదికగా జరిగిన ఓ ప్రముఖ ఫ్యాషన్ ఈవెంట్ లో ఆమె ధరించిన దుస్తులు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాయి. లేత నీలం రంగు ఆఫ్ షోల్డర్ గౌనులో ఈషా గుప్తా అచ్చం దేవకన్యలా మెరిసిపోతోంది. డీప్ నెక్ లైన్ తో డిజైన్ చేసిన ఈ గౌనులో ఆమె తన గ్లామర్ తో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ముఖ్యంగా ఆ డ్రెస్ కింది భాగంలో ఉన్న వెండి రంగు ఎంబ్రాయిడరీ వర్క్ ఆమె లుక్ కు రాయల్ టచ్ ఇచ్చింది. ఈ లుక్ లో ఈషా మేకప్, హెయిర్ స్టైల్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పాతకాలపు హాలీవుడ్ హీరోయిన్ల తరహాలో షార్ట్ వేవీ హెయిర్ స్టైల్ తో ఆమె చాలా క్లాసీగా కనిపిస్తోంది. ముదురు ఎరుపు రంగు లిప్ స్టిక్ చెవులకు చిన్న డైమండ్ ఇయర్ రింగ్స్ ధరించి ఎంతో హుందాగా తయారైంది. బాల్కనీలో నిల్చుని ఆమె ఇచ్చిన ఫోజులు, ఆ కిల్లర్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్ళ గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. ఇక ఈషా గుప్తా కెరీర్ విషయానికి వస్తే.. 'జన్నత్ 2' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్ తో, నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'రుస్తుం', 'బాద్ షాహో', 'టోటల్ ధమాల్' వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కేవలం నటిగానే కాకుండా, తన బోల్డ్ నెస్ తో ఇండస్ట్రీలో ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. మిస్ ఇండియా ఇంటర్నేషనల్ టైటిల్ గెలుచుకున్న ఈ భామ, వెండితెరపై కూడా అదే స్థాయి అందాన్ని ఆరబోస్తూ దూసుకుపోయింది. తెలుగు ప్రేక్షకులకు కూడా ఈషా సుపరిచితురాలే. రామ్ చరణ్ నటించిన 'వినయ విధేయ రామ' సినిమాలో "ఏక్ బార్.. ఏక్ బార్" అంటూ సాగే స్పెషల్ సాంగ్ లో చిందేసి మాస్ ఆడియెన్స్ ను ఉర్రూతలూగించింది. అలాగే 'ఆశ్రమ్' వెబ్ సిరీస్ లో ఆమె చేసిన సోనియా పాత్రకు మంచి క్రేజ్ వచ్చింది. అందులో ఆమె చూపించిన బోల్డ్ పర్ఫార్మెన్స్ కు విమర్శకుల ప్రశంసలు కూడా దక్కాయి. వెండితెరపై అవకాశాలు కాస్త తగ్గినా, వెబ్ సిరీస్ లలో మాత్రం ఈ అమ్మడు దుమ్మురేపుతోంది. ప్రస్తుతం సినిమాల పరంగా స్పీడ్ తగ్గించినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈషా గుప్తా హవా ఏమాత్రం తగ్గలేదు. నిత్యం ఇలాంటి ఫొటోషూట్స్ తో, ఫ్యాషన్ ఈవెంట్స్ తో వార్తల్లో నిలుస్తూనే ఉంది. తన ఫిట్ నెస్ వీడియోలతో, యోగా పోజులతో నెటిజన్లకు ఇన్స్పిరేషన్ గా నిలుస్తోంది. సరైన అవకాశం వస్తే మరోసారి వెండితెరపై సత్తా చాటాలని చూస్తోంది. ఈ లేటెస్ట్ పారిస్ లుక్ చూస్తుంటే ఇంటర్నేషనల్ మోడల్స్ కు ఏమాత్రం తీసిపోని విధంగా ఆమె గ్లామర్ ఉంది.




## జననాయగన్‌కు

# చుక్కెదురు

### సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం



తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**